RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

తెలుగు దినపత్రిక

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME: 17 | ISSUE: 277 | EDITOR: KANCHERLA SANDEEP KUMAR | VISAKHAPATNAM 02-5-2026 | Pages: 8 | Rs: 2/-

సంపుటి : 17 | సంచిక : 277 | ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ | విశాఖపట్నం 02-5-2026 | పేజీలు : 8 | రూ: 2/-



# ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం..

## 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం


మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన

గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి

పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ

ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ



**అమరావతి, సిటిజన్ టైమ్స్**


అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. నేడు కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు 'శ్రమ శక్తి' పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ... ఎండ, వానల నుంచి రక్షణ కల్పించేలా అన్ని వసతులతో ఈ లేబర్ అడ్డాలను నిర్మిస్తామని తెలిపారు. ఇవి కేవలం కార్మికులు సేద తీరే షెల్టర్లుగానే కాకుండా, వారి నైపుణ్యాన్ని పెంచే 'స్కిల్ డెవలప్‌మెంట్' కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని వివరించారు. ఆధునిక పనిముట్లు అందించి, శిక్షణ

తరువాయి 2లో..

# చినాబ్ వంతెనపై వందేభారత్ పరుగులు

రేపటి నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

ప్రపంచంలో అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనపై తొలిసారి పరుగులు తీస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

జమ్మూ– శ్రీనగర్ మార్గంలో పరుగులు పెట్టనున్న మొట్టమొదటి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వే మంత్రి

తరువాయి 2లో..

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

## తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ

*మూడు నెలల కాలంలో*

*81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ*

*ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక*

*రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన*

*అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ*



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన

తరువాయి 2లో..

# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!

ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం

రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి

విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో

తరువాయి 2లో..




# టీడీపీ మే డే వేడుకలు

## కార్మికులకు వరాలు.. గత ప్రభుత్వంపై నేతల ఫైర్

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మే డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు కీలక ప్రకటనలు చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గత ప్రభుత్వం రద్దు చేసిన అన్ని సంక్షేమ పథకాలను

తరువాయి 2లో..






**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయంగా ఇంధన ధరలు భగ్గుమంటున్నాయి. ఈ ప్రభావం విమానయాన సంస్థల పైనా పడుతోంది. ఈ క్రమంలో రోజువారీగా 100 సర్వీసుల్ని తగ్గించుకోవాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు భారీగా పెరగడంతో కొన్ని మార్గాలకు విమానాలను నడపడం ఆర్థికంగా లాభదాయకం కాదని సంస్థ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజా నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిరిండియా (గాఅతీ ×అఎఖు) రోజుకు సగటున 1100 సర్వీసుల్ని నడుపుతోంది. ఇప్పుడు ఐరోపా, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, సింగపూర్ వంటి సుదూర అంతర్జాతీయ మార్గాల్లోని సర్వీసులకే ప్రధానంగా కోత పెట్టనుంది. ఈ మార్గాల్లో ఇంధన వినియోగం ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. దిల్లీ, ముంబయి నగరాలకు లండన్, పారిస్, న్యూయార్క్, టొరంటో, శాన్‌ఫ్రాన్సిస్కో, సిడ్నీ, మెల్‌బోర్న్ నుంచి రాకపోకలు సాగించే విమానాల సంఖ్య ఇకనుంచి తగ్గనుందని తెలుస్తోంది.

**ఏటీఎఫ్ 5 శాతం పెంపు..**

ఇరాన్ యుద్ధం వేళ.. వరుసగా రెండో నెల ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలు పెరిగాయి. అంతర్జాతీయ విమాన సంస్థలకు ఏటీఎఫ్ ధరను 5 శాతం పెంచుతూ చమురు సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. తాజా ప్రకటనతో దిల్లీలో కిలోలీటర్ ఏటీఎఫ్ ధర ఐదు శాతం పెరిగి.. 1,511.86 డాలర్లకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా జెట్ ఇంజిన్ ధరలు భారీగా పెరగడంతో నిర్వహణ వ్యయాలు భారంగా మారతాయని విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇటీవల కొన్ని వారాల్లోనే ఏటీఎఫ్ ధరలు దాదాపు 80 శాతం పెరిగాయి. దీంతో విమాన సంస్థల నిర్వహణ వ్యయంలో 40 శాతం ఏటీఎఫ్‌కే వెచ్చించాల్సి వస్తోందని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా చమురు కంపెనీలు అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ప్రతినెలా ఒకటో తేదీన ఏటీఎఫ్ ధరలను(గాఖీ ్రాతీఅఏవ) సవరిస్తాయి. ఈసారి దేశీయ విమాన సంస్థలకు మాత్రం మినహాయింపు లభించింది. ఇప్పటికే కేంద్రం వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెంచింది. ప్రస్తుతానికి

తరువాయి 2లో..

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

## ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం


సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు

రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్

**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని

తరువాయి 2లో..



వాణిజ్య సిలిండర్ ధరల పెంపు...

# ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన

హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి

ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య


**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై

తరువాయి 2లో..



# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తోసిపుచ్చలేం.. ప్రభుత్వ వర్గాలు



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్,

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# బాబు నియోజకవర్గానికి మరో మహర్దశ!

ఏపీ సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి మరో కీలకప్రాజెక్టు రానుంది. దీనిపై ఏర్పడిన న్యాయ వివాదాలను.. సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. --అభివృద్ధి చేసేప్పుడు.. కొన్నిసమస్య లు వస్తాయి. వాటిని కూర్చుని పరిష్కరించుకోవాలి. ప్రతి విషయాన్నీ కోర్టులు పరిష్కరించలేవు. భూము లు ఇవ్వకపోతే.. ప్రాజెక్టులు ఎలా వస్తాయి. దీనికి సంబంధించిన పరిహారం తీసుకునే స్వేచ్ఛ ఉంటుంది .-- అని వ్యాఖ్యానిస్తూ.. సదరు ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్లను కోర్టు తోసిపుచ్చింది. సీఎం చంద్రబాబు 40 ఏళ్లుగా విజయం సాధిస్తున్న కుప్పం నియోజకవర్గాన్ని హైగ్రేడ్ మునిసిపాలిటీగా ఇటీవల ప్రకటించారు. ఇక్కడకు పెట్టుబడులు కూడా వస్తున్నాయి. దేశ విదేశీ సంస్థలు కూడా క్యూ కడుతున్నాయి. పైగా కుప్పంలోని శాంతిపురం సహా.. రెండు మండలాలు.. సౌర విద్యుత్ సంపూర్ణ వినియోగ మండలాలుగా రికార్డు సృష్టించాయి. మరోవైపు.. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేసే కార్యక్రమం కూడా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రముఖుల రాకపోకలు పెరిగాయి. కానీ, కుప్పానికి రావాలంటే.. బెంగళూరు విమాశ్రాయానికి వచ్చి.. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో రావాల్సి వస్తోంది. దీంతో వ్యయ ప్రయాసలతోపాటు.. కీలకమైన సమయం వృథా అవుతోంది. దీనిని గమనించిన చంద్రబాబు.. ఈ ఏడాది ప్రారంభంలోనే కుప్పంలో విమానాశ్రయాన్ని నిర్మించాలని నిర్ణయించారు. దీనిని 150 ఎకరాల్లో నిర్మించేలా ప్లాన్ చేశారు. భూ సేకరణకు కూడా ప్రకటన ఇచ్చారు. అయితే.. కొందరు ఈ ప్రకటనను వ్యతిరేకిస్తూ. రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. విమానాశ్రయ నిర్మాణాన్ని తాము అడ్డుకోలేమని.. భూసేకరణ అవసర మైనప్పుడు.. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇచ్చే పరిహారాన్ని తీసుకోవాలని పేర్కొంటూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే..ఈ తీర్పును సవాల్ చేస్తూ.. పిటిషనర్లు.. సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా గురువారం దీనిపై విచారణ చేసిన సుప్రీంకోర్టు.. దేశవ్యాప్తంగా అభివృద్ధి జరుగుతోందని.. భూములు తీసుకోకుండా అభివృద్ధి సాధ్యం కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేది లేదని స్పష్టం చేసింది. దీంతో కుప్పంలో విమానాశ్రయ నిర్మాణానికి మార్గం సుగమం అయింది. దీనిని వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. టీడీపీకే చెందిన విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఈ నిర్మాణ పనులపై ఇప్పటికే రెండు సార్లు సమీక్షించారని కేసులు తొలగి పోతే.. పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవనున్నారని తెలిసింది. ఇప్పుడు కేసులు తొలగిపోయాయి.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును తోసిపుచ్చలేం.. ప్రభుత్వ వర్గాలు

డీజిల్ ధరల పెంపు ఉంటుందని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. విపక్షాలు కూడా ఇదే వాదన చేస్తున్న వేళ వాణిజ్య సిలిండర్ ధర భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కొట్టిపారేయలేమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, నాలుగేళ్లుగా రిటైల్ ధరలు సవరించకపోవడం వల్ల నష్టాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశాన్ని తోసిపుచ్చలేమని పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలపై ఆంక్షలు, అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు కొలిక్కి రాకపోవడంతో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల బ్యారెల్ ధర 126 డాలర్లకు చేరుకుంది. నాలుగేళ్లలో ఇదే గరిష్ఠం. ఆ తర్వాత కొంత తగ్గి ప్రస్తుతం 110 డాలర్లపైనే కొనసాగుతోంది.

**సమర్థించుకున్న కేంద్ర మంత్రి..:** మరోవైపు వాణిజ్య సిలిండర్ ధరను పెంచడాన్ని పెట్రోలియంశాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సమర్థించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం..

ఇవ్వడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సంక్షేమానికి పెద్దపీట: చంద్రబాబు**

సంక్షేమ పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 62.47 లక్షల మందికి ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామని, గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వివరించారు. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని, దీనిని భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 263 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని తెలిపారు. నిర్మాణ రంగ కార్మికుడి వివాహానికి రూ.25 వేలు, ప్రసూతి సాయంగా రూ.20 వేలు, సాధారణ మరణానికి రూ.60 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల సౌకర్యార్థం అచ్యుతాపురం, గుంటూరు, శ్రీసిటీ, కర్నూలుతో పాటు రాజధాని అమరావతిలోనూ కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజలతోనే నా నిబద్ధత**

గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే, నవ్వే పరిస్థితి లేదని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రానికి మరో స్వాతంత్ర్యం వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన మాట కోసం గత 22 నెలలుగా నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. "నా నిబద్ధత ప్రజలతోనే. ఎమ్మెల్యేల తరఫున నేను ఉండను, ప్రజల పక్షానే ఉంటాను. వారి పనితీరును ప్రజల సమక్షంలోనే సమీక్షిస్తాను" అని తేల్చిచెప్పారు. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులతో కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తన ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు.

# టీడీపీ మే డే వేడుకలు

పునరుద్ధరిస్తున్నామని, కార్మికులు పనుల కోసం రోడ్లపై వేచి చూడకుండా 15 ప్రధాన నగరాల్లో 'ఇంటిగ్రేటెడ్ లేబర్ ఎమినిటీస్ సెంటర్లు' (లేబర్ అడ్డాలు) ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మిక పక్షపాతి అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఇసుక కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు రోజుకు 18 గంటలు పనిచేసే 'ప్రధాన కార్మికుడు' అని కొనియాడారు. అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రమ పోర్టల్‌లో నమోదు చేసుకుంటే ప్రమాద బీమా కింద రూ. 20 లక్షల వరకు సాయం అందుతుందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామకృష్ణంరాజు ఆరోపించారు. జగన్ పాలనలో పరిశ్రమలు తరలిపోయి ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విమర్శించారు. దేశంలో కార్మిక హక్కులకు డాక్టర్ బీఆర్ అంబేద్కరే పునాదులు వేశారని ఆయన గుర్తుచేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ, అధికార పార్టీలో యూనియన్ నడపడం 'కత్తి మీద సాము' లాంటిదని, కార్మికుల హక్కుల విషయంలో రాజీ పడొద్దని మంత్రికి సూచించారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ, కార్మికులు సుఖంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ జెండాను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు. అనంతరం నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు, కార్మికులను సత్కరించారు.

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

## ఫొటోల్లేకుండానే విద్యార్థుల ఫలితాల ప్రకటన

తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫొటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

**రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర**

విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# "కోర్టు ప్రొసీడింగ్స్" అంటే ఏమిటి..?




న్యాయవ్యవస్థలో చట్టపరమైన వివాదాలను పరిష్కరించేందుకు అనుసరించే అధికారిక ప్రక్రియలను "కోర్టు ప్రొసీడింగ్స్"గా పిలుస్తారు. న్యాయం అందించడంలో ఇవి కీలకమైన పాత్ర పోషిస్తాయి. ఒక కేసు కోర్టులో దాఖలు అయిన క్షణం నుంచి తుది తీర్పు వెలువడే వరకు అనేక దశల ద్వారా ఈ ప్రొసీడింగ్స్ కొనసాగుతాయి. ప్రక్రియలో మొదటి దశగా వాది లేదా పిటిషనర్ కోర్టులో ఫిర్యాదు లేదా పిటిషన్ దాఖలు చేస్తారు. దీని ద్వారా న్యాయస్థానం జోక్యాన్ని కోరతారు. కేసు నమోదు అనంతరం, ప్రతివాదికి సమన్లు లేదా నోటీసులు జారీ చేసి, కోర్టులో హాజరు కావాలని ఆదేశిస్తారు. ఈ దశతో ఇరుపక్షాలు అధికారికంగా విచారణలో భాగమవుతాయి. తదుపరి దశలో వాదనలు మరియు సాక్ష్యాల సమర్పణ జరుగుతుంది. ఇరుపక్షాలు తమ వాదనలను లిఖితపూర్వకంగా లేదా మౌఖికంగా సమర్పించడంతో పాటు పత్రాలు, సాక్షులు, ఇతర ఆధారాలను కోర్టు ముందు ఉంచుతాయి. సాక్షుల విచారణ, ప్రతివాద ప్రశ్నలు వంటి ప్రక్రియలు ఈ దశలో జరుగుతాయి. అనంతరం ట్రయల్ లేదా హియరింగ్ దశలో న్యాయమూర్తి అన్ని వాదనలు, సాక్ష్యాలను సమగ్రంగా పరిశీలిస్తారు. విచారణ పూర్తైన తర్వాత ఇరుపక్షాలు తుది వాదనలు వినిపిస్తాయి. అన్ని అంశాలను పరిశీలించిన అనంతరం న్యాయస్థానం తీర్పు లేదా ఆదేశాన్ని ప్రకటిస్తుంది. ఈ తీర్పు ద్వారా వివాదానికి ముగింపు లభిస్తుంది లేదా తదుపరి చర్యలకు మార్గదర్శకత్వం ఇవ్వబడుతుంది. తీర్పుతో అసంతృప్తి ఉన్న పక్షం పైస్థాయి కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉంటుంది. కోర్టు ప్రొసీడింగ్స్ ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. సివిల్ ప్రొసీడింగ్స్‌లో ఆస్తి వివాదాలు, కుటుంబ సమస్యలు, ఒప్పందాలు, నష్టపరిహారం వంటి వ్యక్తిగత హక్కులకు సంబంధించిన కేసులు విచారించబడతాయి. క్రిమినల్ ప్రొసీడింగ్స్‌లో హత్య, దొంగతనం, మోసం వంటి నేరాలకు సంబంధించిన కేసులు ఉంటాయి. ఇందులో ప్రభుత్వం తరఫున ప్రాసిక్యూషన్ వ్యవహరిస్తుంది మరియు నేరం రుజువైతే శిక్షలు విధించబడతాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతకు ప్రాధాన్యం ఉన్నందున ఎక్కువశాతం కోర్టు ప్రొసీడింగ్స్ బహిరంగంగా నిర్వహించబడతాయి. అయితే బాలల కేసులు, కుటుంబ వివాదాలు, జాతీయ భద్రతకు సంబంధించిన అంశాల్లో గోప్యత పాటిస్తూ 'ఇన్-కెమెరా' విచారణలు కూడా నిర్వహిస్తారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ వినియోగంతో ఈ-కోర్టులు, ఆన్‌లైన్ ఫైలింగ్, వీడియో కాన్ఫరెన్స్ విచారణలు వంటి విధానాలు అమల్లోకి వచ్చి, న్యాయసేవలను మరింత వేగవంతం చేస్తున్నాయి. మొత్తంగా, చట్టం ప్రకారం న్యాయం అందించేందుకు న్యాయస్థానం అనుసరించే క్రమబద్ధమైన విధానాల సమాహారమే కోర్టు ప్రొసీడింగ్స్. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే ఈ ప్రక్రియలు, న్యాయం సాధనలో ప్రధాన స్తంభాలుగా నిలుస్తున్నాయి.

జె. కనక దుర్గ లక్ష్మీ
ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ (IHR)
ఉత్తరాంధ్ర ఇంచార్జి.

## మొదటి పేజీ తరువాయి

# ఎయిరిండియా కీలక నిర్ణయం

గృహావసరాలకు వినియోగించే సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను మాత్రం ముట్టుకోలేదు కానీ తాజా పరిణామాలు మాత్రం దేశ ప్రజలకు భారంగా మారతాయనే చెప్పాలి.

# చినాబ్ వంతెనపై వందేభారత్ పరుగులు

అశ్వినీ వైష్ణవ్ జెండా ఊపి గురువారం ప్రారంభించారు. పూంఛ్, రాజౌరి, ఉరీ వంటి మారుమూల ప్రాంతాలను దేశవ్యాప్తంగా ఇతర రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించడంపై దృష్టి సారిస్తామని ఆయన హామీ ఇచ్చారు. "కట్రా- శ్రీనగర్ మధ్య ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన వందేభారత్ రైల్వే సర్వీసు అత్యంత ప్రజాదరణ పొందడంతో పాటు జమ్మూకశ్మీర్ ప్రజలకు జీవనాడిగా మారింది. అందుకే కోచ్‌ల సంఖ్యను 8 నుంచి 20కు పెంచాం. మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ వాతావరణంలోనూ నడిచేలా రైలును రూపొందించాం" అని అశ్వినీ వైష్ణవ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సహా పలువురు పాల్గొన్నారు. ప్రజల తరఫున కేంద్రానికి ఒమర్ కృతజ్ఞతలు తెలిపారు. చినాబ్ వంతెనపై పరుగులు పెట్టనున్న ఈ రైలు శనివారం నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. దీనివల్ల జంట రాజధానుల మధ్య ప్రయాణ సమయం తగ్గడంతో పాటు పర్యాటకానికీ ప్రోత్సాహం లభించనుంది. జమ్మూ-కట్రా-శ్రీనగర్-బరాముల్లా రైల్వే మార్గంలో అత్యంత కఠిన భద్రత ఉన్నప్పటికీ ఈ ప్రత్యేక వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికుల రక్షణ కోసం కమాండోలతో కలిపి మొత్తం 21 మంది భద్రతా సిబ్బంది పహారా కాస్తారని అధికారులు తెలిపారు.

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

## తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ

విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు. నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

# వాణిజ్య సిలిండర్ ధరల పెంపు... ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

# ప్రజలకు నేరుగా లబ్ధి

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేత



**ఆరిలోవ, సిటిజన్ టైమ్స్, మే 01**

విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 13వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం సమర్థంగా నిర్వహించబడింది. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేశారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ఉదయం 6:30 గంటల నుంచే పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించడం ద్వారా వారికి సౌలభ్యం కల్పించారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. తమను కుటుంబ సభ్యుల్లా ఆదుకుంటున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, తెలుగు యువత అధ్యక్షుడు వడిసెల శ్రీను, కనకల శ్రీను, గంటా దేవి, బోర శివకుమార్, బలస రమ, పి ఐ బాలరాజు, ఓశెట్టి గురుమూర్తి, చింతలపూడి నాగేశ్వరరావు, ఓశెట్టి పైడిరాజు, నెల్లి అప్పారావు, కర్రి మణి, తురకపూడి మోహన్ కుమార్, షేక్ పీరుబాబు, రాంబుడ్డి గణేష్, గురజాపు వాసు, రెడ్డి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో విషాదం బస్సు ఢీకొని సెక్యూరిటీ గార్డు మృతి



**మధురవాడ, సిటిజన్ టైమ్స్, మే:01**

విశాఖపట్నం నగరంలోని మధురవాడ ప్రాంతంలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. పరదేశిపాలెం జంక్షన్ వద్ద ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. కొమ్మాది శివశక్తినగర్‌కు చెందిన ఎస్. బలరామ్ (58) గాయత్రి ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. శుక్రవారం ఆయన తన భార్య తులసమ్మ (45)తో కలిసి ద్విచక్ర వాహనంపై మధురవాడ నుంచి ఆనందపురం వైపు వెళుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన శ్రీకాకుళం నాన్‌స్టాప్ బస్సు వీరిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బలరామ్ అక్కడికక్కడే మృతి చెందగా, తులసమ్మ తీవ్ర గాయాలతో కుప్పకూలిపోయారు. సమాచారం అందుకున్న పీఎం పాలెం పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని గాయపడిన తులసమ్మను గాయత్రి ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా లేదా ఇతర కారణాలున్నాయా అనే దానిపై విచారణ చేస్తున్నారు. మధురవాడ పరిధిలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఈ రహదారులు ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, స్పీడ్ కంట్రోల్, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# పేదలకు పింఛన్ పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్

**రామచంద్రపురం సిటిజన్ టైమ్స్ మే 1**

పట్టణం లో ఒకటో తారీఖున అవ్వ తాతలు, విభిన్న ప్రతి భావంతులకు నేరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి ఇంటి వద్దకే వెళ్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్ పెన్షన్ అందజేశారు. ప్రజల సంక్షేమం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యం అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నాం అని తెలియజేశారు.



# భూ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం - కలెక్టర్ దిశానిర్దేశం

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే :01**

జిల్లాలో రెవెన్యూ వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ భూ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన విశాఖ, భీమిలి డివిజన్‌ల రెవెన్యూ కాన్ఫరెన్స్‌లలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. కోస్టల్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియలను వేగవంతం చేయాలని, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు తీసుకురావడం, జిల్లాను పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడం దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. రీ-అలైన్‌మెంట్ ప్రక్రియ పూర్తయిన వెంటనే మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, ఇతర పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రభుత్వ భూముల సంరక్షణ అత్యంత కీలకమని పేర్కొంటూ, చిన్నచిన్న భూభాగాల ఆక్రమణలను కూడా కట్టడి చేసి భూములను రక్షించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ అభివృద్ధిలో రెవెన్యూ విభాగం కీలక పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. అసైన్‌మెంట్ భూముల సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని, భూవివాదాలను త్వరితగతిన పరిష్కరించే విధంగా



చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. రెవెన్యూ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించి సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. రైల్వే ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, పరిహారం చెల్లింపులకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అక్రమ ఆక్రమణల నియంత్రణ, రెగ్యులరైజేషన్ చర్యలను నిబంధనల ప్రకారం అమలు చేయాలని స్పష్టం చేశారు.



కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఎవరైనా అధికారిక విషయాలపై తనను నేరుగా సంప్రదించవచ్చని, ప్రత్యేక అపాయింట్‌మెంట్ అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు శేషశైలజ, సంగీత్ మాధుర్, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహశీల్దార్లు, డీటీలు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ సంక్షేమం కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్లు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 01**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. శుక్రవారం ఉదయం పెదజాలారిపేట ప్రాంతంలో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు వారికి సక్రమంగా అందుతున్నాయా అనే విషయంపై ఆరా తీశారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్ అందించడం వల్ల తమకు ఎంతో ఉపశమనం కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వం తమ అవసరాలను గుర్తించి అందిస్తున్న సేవలను అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా, సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి పింఛన్ చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో సిబ్బంది సమన్వయంతో పని చేసి సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, ఏడీసీ సత్యవేణి, మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు, జోనల్ కమిషనర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్లా ఆధ్వర్యంలో గాజువాకలో పింఛన్ పంపిణీ




**గాజువాక, సిటిజన్ టైమ్స్, మే :01**

గాజువాక ప్రాంతంలో దివ్యాంగులకు నెలకు రూ.15,000 పింఛన్లను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని అమలు చేసింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. దివ్యాంగులకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను క్రమంగా నెరవేర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతు, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలోని అతి బలహీన వర్గాలకు ఆదరణ కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని స్పష్టం చేశారు. పింఛన్లు అందుకున్న దివ్యాంగులు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. పెరిగిన పింఛన్ ద్వారా తమ జీవనోపాధి కొంత మెరుగుపడుతుందని, రోజువారీ అవసరాలను తీర్చుకోవడంలో ఉపశమనం కలుగుతోందని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు, జోనల్ కమిషనర్ శేషాద్రి, వార్డు అధ్యక్షుడు జిలకర్ర రమణ, పులి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు స్థానిక నాయకులు, అధికారులు సమన్వయంతో పని చేశారు.

# జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 14 వినతులు స్వీకరణ : సిటీ ప్లానర్ ధనుంజయరెడ్డి

**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే:01**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొత్తం 14 వినతులు స్వీకరించబడినట్లు జీవీఎంసీ సిటీ ప్లానర్ ధనుంజయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని చీఫ్ సిటీ ప్లానర్ ఛాంబర్‌లో డీసీపీలు, ఏసీపీలు సహా పట్టణ ప్రణాళికా విభాగ అధికారులతో కలిసి ప్రత్యేక టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ నిర్వహించారు. సిటీ ప్లానర్ మాట్లాడుతూ, జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో, ప్రజల సౌకర్యార్థం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శుక్రవారం నిర్వహించిన ఫోరమ్‌లో మొత్తం 14 వినతులు స్వీకరించబడినట్లు తెలిపారు. వాటిలో భీమిలి జోన్ నుంచి 04, ఈస్ట్ జోన్ నుంచి 05, సౌత్ జోన్ నుంచి 02, నార్త్ జోన్ నుంచి 01, పెందుర్తి జోన్ నుంచి 01, అగనంపూడి జోన్ నుంచి 01 వినతులు ఉన్నట్లు వివరించారు. ప్రధాన కార్యాలయం



ప్రాంగణంలో ఒక దివ్యాంగుడి వద్దకు స్వయంగా వెళ్లి వినతి పత్రాన్ని స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. స్వీకరించిన అన్ని వినతులను సంబంధిత పట్టణ ప్రణాళికా అధికారులు నిర్ణీత సమయంలో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు, అర్జీలు ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు.

# మేధోమథనంతో మార్పు దిశగా అడుగు - నేడు విశాఖలో సమావేశం



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే:01**

చరిత్ర సృష్టించేవారు మాటలతో కాదు, తమ కార్యాచరణతోనే గుర్తింపు పొందుతారు. వారు ఒంటరిగా ప్రారంభించి, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించి, చివరకు చరిత్రను సృష్టిస్తారు" అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ పేర్కొన్నారు. తెలుగు శక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మేధోమథన సమ్మేళనం" కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు విశాఖపట్నంలోని హోటల్ మేఘాలయలో జరగనుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావు ప్రజలతో ముఖాముఖి కానున్నారు. కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రామ్ విజ్ఞప్తి చేశారు. ఏ.బీ. వెంకటేశ్వరరావుకు ఘన స్వాగతం గురువారం సాయంత్రం విశాఖపట్నం చేరుకున్న ఏ.బీ. వెంకటేశ్వరరావును హోటల్ దసపల్లలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఏ.వి.ఎల్. నరసింహారావు, పి. ఆంజనేయులు, లాడి కిషోర్ కుమార్, ఓన విజయకుమార్ తదితరులు కలిసి అభినందించారు.

# యెండపల్లి రా వాటర్ సంప్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**నర్సీపట్నం, సిటిజన్ టైమ్స్, మే:01**

నర్సీపట్నం మున్సిపాలిటీలో అమలవుతున్న రూ.185.59 కోట్ల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరఫరా విస్తరణ ప్రాజెక్ట్ పనులను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా యెండపల్లి వద్ద నిర్మిస్తున్న 650 కిలోలీటర్ల సామర్థ్యం గల రా వాటర్ సంప్‌ను సందర్శించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. యెలేరు కాలువ నుంచి రోజుకు 29.48 ఎంఎల్డీ నీటిని సరఫరా చేయడమే లక్ష్యంగా ప్రాజెక్ట్ కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పైప్‌లైన్ పనులు, నిల్వ రిజర్వాయర్ల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే సుమారు 80 కిలోమీటర్ల హెచ్‌డీపీఈ పైప్‌లైన్ వేసినట్లు అధికారులు వివరించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులో ప్రజలకు తాగునీరు అందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.



# కార్మికుల పోరాటాలకు నివాళిగా మేడే వేడుకలు



**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, మే :01**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా రావికమతం, కొత్తకోట కేంద్రాల్లో 140వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మేడే జెండాలను ఆవిష్కరించి కార్మికుల పోరాటాలు, త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, రోజుకు 8 గంటల పని దినం సాధన కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాల ఫలితమే మేడే అని పేర్కొన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులపై జరిగిన కాల్పుల జ్ఞాపకార్థంగా ఈ రోజును ప్రపంచవ్యాప్తంగా పాటిస్తున్నారని తెలిపారు. భారతదేశంలో 1923 నుండి మేడేను అధికారికంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. దేశంలో సుమారు 50 కోట్ల మంది కార్మికులు ఉండగా, అందులో 45 కోట్ల మంది అసంఘటిత రంగానికి చెందినవారేనని, వీరిలో 16 నుంచి 18 కోట్ల మంది వలస కార్మికులు ఉన్నారని వివరించారు. ఈ వర్గాల్లో దళితులు, మహిళలు, మైనారిటీలు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, కార్మిక చట్టాల అమలులో మార్పుల నేపథ్యంలో అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, అంగన్వాడీ అధ్యక్షురాలు సత్యవతి, పూడి అర్జున్ రావు, పుల్లగా రమణాజీతో పాటు భవన నిర్మాణ కార్మికులు మరియు ఇతరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# లక్ష్యంతో ముందుకు సాగాలి - విద్యార్థులకు కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ప్రోత్సాహం






**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే : 01**

మంచి ఆలోచనే విజయానికి తొలి అడుగు అని, నిరంతర శ్రమతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ విద్యార్థులకు సూచించారు. చిన్న వయసులోనే స్పష్టమైన ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొంటూ, అదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో 590 మార్కులు, అంతకంటే ఎక్కువ సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను శుక్రవారం సాయంత్రం వీసీ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కూడా ఆయన అభినందించారు. విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ప్రతి ఒక్కరూ జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. "మంచి ఆలోచనే విజయానికి తొలి అడుగు" అని పేర్కొంటూ, నిరంతర శ్రమతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రేరణనిచ్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ అత్యుత్తమ ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఇంకా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. లక్ష్య సాధనలో ఎటువంటి అడ్డంకులు వచ్చినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించిన కలెక్టర్, అవసరమైన సహాయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మొత్తం 9 మంది విద్యార్థులతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినులను కూడా ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ఏపీసీ చంద్రశేఖర్, ఉప విద్యాశాఖ అధికారి సోమేశ్వరరావు, ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు రాజశేఖర్, డీసీఈ బోర్డు కార్యదర్శి కృష్ణకుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 599 మార్కులతో జ్ఞానేశ్వరి స్టేట్ టాప్ అభినందనలు తెలిపిన గణబాబు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే 01**

పదవ తరగతి ఫలితాల్లో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గానికి చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మెరిశారు. ఎన్.ఏ.డి జంక్షన్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కు చెందిన కొత్తపల్లి జ్ఞానేశ్వరి 600 మార్కులకు గాను 599 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచింది. ఇదే సమయంలో గోపాలపట్నం జెడ్.పి. (బాలికల) ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎ. శ్రవంతి 591 మార్కులతో అత్యుత్తమ ఫలితాన్ని నమోదు చేసి అందరి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) తన కార్యాలయంలో విద్యార్థినులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, విద్యార్థినుల ప్రతిభను కొనియాడుతూ వారి భవిష్యత్తు లక్ష్యాలపై అభినందనలు తెలిపారు. విద్యార్థినులు భవిష్యత్తులో వైద్యులుగా మారి పేద ప్రజలకు సేవ చేయాలనే తమ లక్ష్యాన్ని వెల్లడించగా, ఎమ్మెల్యే గణబాబు వారి సంకల్పాన్ని ప్రశంసిస్తూ ఆ లక్ష్య సాధనలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాల రూపంలో కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ విద్యా రంగంపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందని చెప్పారు. అందుకే శ్రవంతి వంటి పేద కుటుంబానికి చెందిన విద్యార్థినులు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా రాణిస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మధ్యతరగతి, కార్మిక కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థినులు పట్టుదలతో చదివి సాధించిన విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొని విద్యార్థినుల విజయ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు.

## శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే:01**

పూర్ణ మార్కెట్ ఇసుక కొండపై వేంచేసియున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వైశాఖ పౌర్ణమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయానికి అనుగుణంగా ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం నరసింహాచార్యులు స్వామివారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేలాది సంఖ్యలో భక్తులు క్యూ కాంప్లెక్స్ ద్వారా తరలివచ్చి ధ్వజస్తంభానికి నమస్కరించి అనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మూడు బ్యాచ్‌లలో మొత్తం 270 వ్రతాలు నిర్వహించబడ్డాయి. వ్రతాలలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామివారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. భక్తుల కోసం ఉచిత పులిహోర ప్రసాదం పంపిణీతో పాటు మధ్యాహ్నం సుమారు 1000 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో టి. రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## పిడుగు పడి విషాదం యువకుడు మృతి మరో ఇద్దరికీ గాయాలు



**పద్మనాభం, సిటిజన్ టైమ్స్,మే:01**

పద్మనాభం మండలం మద్ది గ్రామంలో శుక్రవారం ఇటుక బట్టీల సమీపంలో పిడుగు పడిన ఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, రాజు భాయ్ (35) అనే యువకుడు పిడుగు బారినపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ఘటనలో సురేంద్ర (18), వివేక్ (35)లకు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే పద్మనాభం 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం విజయనగరం మహారాజా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.


# గృహ గణనతో అభివృద్ధి ప్రణాళికలు.. ప్రజల భాగస్వామ్యం అవసరం : కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, మే :01**

ప్రభుత్వం చేపడుతున్న సెన్సస్-2027లో భాగంగా ఫేజ్-1 గృహ గణన కార్యక్రమం శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ మరియు ప్రధాన సెన్సస్ అధికారి ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గృహాన్ని గణకులు సందర్శించి, ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నల ఆధారంగా గృహాల పరిస్థితులు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు సేకరిస్తారని చెప్పారు. తాగునీటి వసతి, మురుగు పారుదల, మరుగుదొడ్లు, గృహ నిర్మాణ స్థితి, కుటుంబ సభ్యుల వివరాలు వంటి ముఖ్య అంశాలను నమోదు చేస్తారని వివరించారు. ఈ గణన ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని రాబోయే పదేళ్ల అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని, అందువల్ల ప్రతి కుటుంబం ఖచ్చితమైన, పూర్తి సమాచారాన్ని అందించడం ద్వారా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, అది కేవలం సెన్సస్ అవసరాలకే పరిమితమవుతుందని స్పష్టం చేశారు. అలాగే, ఈ సమాచారంతో ప్రస్తుతం పొందుతున్న ప్రభుత్వ పథకాలపై ఎటువంటి ప్రభావం ఉండదని ఆయన తెలిపారు. గృహ గణనకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే నేషనల్ టోల్ ఫ్రీ నంబర్ 1855కు లేదా కలెక్టర్ కార్యాలయం టోల్ ఫ్రీ నంబర్లు 0891-2590100, 0891-2590102లను సంప్రదించాలని సూచించారు. కాబట్టి జిల్లాలోని ప్రజలందరూ గణకులు, సూపర్వైజర్లకు సంపూర్ణ సహకారం అందించి, నిజమైన వివరాలు అందించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మండలానికొక జలధార పార్కు అభివృద్ధికి చర్యలు - జిల్లా కలెక్టర్ ఆదేశాలు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే :01**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార జలహారతి పథకం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ఒక జలధార పార్కు అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రాథమిక స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై ఇరిగేషన్, డ్వామా, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలు, ఉద్దేశాలను పూర్తిగా అర్థం చేసుకుని జలధార కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 6,8 మీటర్ల నీటిమట్టం ఉన్న చెరువులను గుర్తించి, పునరుద్ధరణ పనుల ద్వారా నీటిమట్టాన్ని కనీసం 3 మీటర్లకు తగ్గేలా చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామీణ మండలాలతో పాటు నగర పరిధిలోని జీవీఎంసీ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అటవీ శాఖ, దేవాదాయ శాఖల పరిధిలో ఉన్న చెరువులు, నీటి కుంటలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని, జలధార--జలహారతి కార్యక్రమంపై ఇరిగేషన్, డ్వామా అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. ఎంపీడీవోలు, ఏఈఈలు, మండల ప్రత్యేకాధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇరిగేషన్ ఈఈ త్రినాధం, డీఈ స్వామినాయుడు, డ్వామా పీడీ నిర్మలాదేవి, జీవీఎంసీ, అటవీ, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# 11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ


### ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తుంది

### రాష్ట్ర ఎమ్ఎస్ఎమ్ఈ డైరెక్టర్ ముగడ రాజారావు

**ఆరిలోవ, సిటిజన్ టైమ్స్, మే 01 :**

11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ఎమ్ఎస్ఎమ్ఈ డైరెక్టర్ ముగడ రాజారావు స్వయంగా అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగిస్తోందన్నారు. పేదలు, వృద్ధులు,





వికలాంగులు, వితంతువులు వంటి బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా ప్రతి అర్హుడికి నేరుగా లబ్ధి చేకూరుస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణ, మహిళా సాధికారత, విద్య, వైద్య రంగాల బలోపేతంతో పాటు సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా ఇంటింటికీ సేవలు అందించడం ఈ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు అందజేయడంతో వృద్ధులు, ఇతర లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖజ్యోతి, చిన్నారావు,స్థానిక నాయకులు, అధికారులు, పాల్గొని పంపిణీ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

## అనకాపల్లిలో పోలీసు ట్రాన్సిట్ సదుపాయ భవనం ప్రారంభం పాల్గొన్న ఐజీ, జిల్లా కలెక్టర్





**అనకాపల్లి, సిటిజన్ టైమ్స్, మే:01**

అనకాపల్లి జిల్లా కేంద్రంలో పోలీసు అధికారుల సౌకర్యార్థం అత్యాధునిక వసతులతో నిర్మించిన పోలీసు తాత్కాలిక నివాస భవనం శుక్రవారం ప్రారంభమైంది. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో ఈ భవనం నిర్మించబడింది. విశాఖపట్నం పరిధి ఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సంయుక్తంగా భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఇది ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. విధుల నిమిత్తం జిల్లాకు వచ్చే అధికారులకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి సహకరించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అభినందనీయమని చెప్పారు. పోలీసు యంత్రాంగానికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారి సేవల సామర్థ్యం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది సంక్షేమం మరియు పనితీరు మెరుగుదలకు ఇలాంటి వసతులు దోహదపడతాయని తెలిపారు. పోలీసు శాఖకు సహకరిస్తున్న సంస్థలు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఈస్ట్ చీఫ్ ప్రాజెక్ట్స్ కె.ఏ. చౌదరి పాల్గొని, సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లా అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) ఎల్. మోహన్ రావు, ఎస్‌బీ డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ కె. శ్రావణి, ఇన్స్పెక్టర్లు బాల సూర్యరావు, జి. ప్రేమ్ కుమార్, జి. అశోక్ కుమార్, ఎం. వెంకటనారాయణ, ఐటీ విభాగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# “వారి శ్రమే మన భవిష్యత్తు... కానీ వారి జీవితం ఎందుకు చీకటిలో?”

**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రతి ఉదయం మనం మెలుకువతో లేచిన క్షణం నుంచే కార్మికుల సేవలు మన జీవితాన్ని ముడిపెట్టుకుని ఉంటాయి. మనం నివసించే ఇల్లు, ప్రయాణించే రహదారి, తినే ఆహారం, ధరించే బట్ట ప్రతి దాంట్లోనూ కార్మికుల చెమట చుక్కలు నిండిపోయి ఉంటాయి. అయినప్పటికీ, ఈ సమాజాన్ని మోస్తున్న ఆ భుజాలకు తగిన గౌరవం, భద్రత, గుర్తింపు అందుతున్నాయా అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇంకా “కాదు” అనేదే వినిపిస్తుంది. కార్మికుడు అంటే కేవలం శారీరక శ్రమ చేసే వ్యక్తి మాత్రమే కాదు, అతను సమాజ నిర్మాణానికి మూలం. రైతు నుంచి నిర్మాణ కార్మికుడు వరకు, ఫ్యాక్టరీలో పని చేసే కార్మికుడు నుంచి రోడ్లు శుభ్రం చేసే సిబ్బంది వరకు వారి లేకుండా దేశ ఆర్థిక వ్యవస్థ ఒక్క అడుగు కూడా ముందుకు కదలదు. దేశ అభివృద్ధి గణాంకాలు ఎంత పెరిగినా, ఆ అభివృద్ధికి బలమైన పునాది వేసేది ఈ శ్రమజీవులే. అయితే, వాస్తవ పరిస్థితులు ఈ గొప్పతనానికి విరుద్ధంగా ఉన్నాయి. అనేక కార్మికులు కనీస వేతనం కూడా పొందకుండా కష్టపడుతున్నారు. పని గంటలు ఎక్కువ, విశ్రాంతి తక్కువ. భద్రతా ప్రమాణాలు లేని పనిస్థలాల్లో ప్రమాదాలు రోజువారీ విషయంగా మారాయి. అనారోగ్యం వచ్చినా చికిత్స పొందే సౌకర్యం లేక, వృద్ధాప్యంలో ఆధారపడే స్థితి లేక, వారి జీవితం నిరంతర పోరాటంగా మారింది. ప్రత్యేకంగా వలస కార్మికుల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. స్వగ్రామాలను వదిలి నగరాలకు వెళ్లి, అపరిచిత వాతావరణంలో పని చేస్తూ, తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యతను భరిస్తున్నారు. వారి పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అన్నీ అనిశ్చితిలోనే ఉంటాయి. సమాజం వీరిని “పని చేసే చేతులు”గా మాత్రమే చూస్తోంది, “జీవించే మనుషులు”గా కాదు. కార్మికుల సమస్యలు కేవలం ఆర్థిక అంశాలకే పరిమితం కావు. గౌరవం లోపం కూడా ఒక పెద్ద సమస్య. ఒక వైపు మనం ఆధునికత, అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాం; మరో వైపు మన చుట్టూ ఉన్న కార్మికుల జీవితాలను నిర్లక్ష్యం చేస్తున్నాం. ఇది సమాజంలో ఉన్న అసమానతలకు ప్రతిబింబం. ఈ పరిస్థితిని మార్చడానికి కేవలం




సానుభూతి సరిపోదు చర్యలు అవసరం. ప్రభుత్వాలు కఠినంగా కార్మిక చట్టాలను అమలు చేయాలి. కనీస వేతనం, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్య బీమా వంటి అంశాలు కాగితాలపై కాకుండా వాస్తవ జీవితంలో అమలవ్వాలి. యజమానులు కార్మికులను కేవలం లాభాల సాధనంగా కాకుండా, మనుషులుగా చూడాలి. సమాజం కూడా వారిని గౌరవించాలి వారి కష్టాన్ని గుర్తించాలి. అలాగే, కార్మికులు తమ హక్కుల గురించి అవగాహన పెంచుకోవడం కూడా చాలా ముఖ్యం. సంఘటితంగా ఉంటేనే వారు తమ హక్కులను సాధించగలరు. విద్య, చైతన్యం, ఐక్యత ఇవి కార్మికుల భవిష్యత్తును మార్చగల శక్తులు. మన సమాజం నిజంగా అభివృద్ధి చెందిందని చెప్పాలంటే, అది కేవలం భవనాల ఎత్తుతో కాదు, కార్మికుల జీవిత ప్రమాణాలతో కొలవాలి. ఒక కార్మికుడు గౌరవంగా జీవించగలిగితేనే అది నిజమైన అభివృద్ధి. కార్మికులు కేవలం పని చేసే చేతులు కాదు, వారు మన దేశానికి ప్రాణం. వారి చెమటతోనే మన భవిష్యత్తు నిర్మాణం జరుగుతోంది. కాబట్టి, వారి కష్టాన్ని గుర్తించడం, గౌరవించడం, రక్షించడం మనందరి సామూహిక బాధ్యత.

## గోదావరి పుష్కరాల ప్రణాళికలు 4 రోజుల్లో సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 1**

గోదావరి మహా పుష్కరాలు 2027 ముందస్తు ఏర్పాట్ల ములుగు సదుపాయాల కల్పన అంచనాల ప్రణాళికలు పుష్కర యాత్రికుల తాకిడికి అనుగుణంగా కచ్చితత్వంతో రేష్నలైజేషన్ చేసి 4 రోజులలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో గోదావరి మహా పుష్కరాలు–2027 ముందస్తు మౌలిక వసతుల కల్పన అంశాలపై శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రెండు దపాలుగా పుష్కరాలు నిర్వహణపై సమీక్ష లు నిర్వహించామని, అప్పట్లో రూపొందించిన అంచ నాలను మరలా ఒక్కసారి పున : పరిశీలించి రేష్నలైజేషన్ ద్వారా కచ్చితంగా ఆన్ గ్రౌండ్ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అంచనాలు రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. కోనసీమ ప్రాంతంలో సుమారుగా పుష్కరాలకు 1 .5 కోట్ల మంది పుష్కర యాత్రికులు పుణ్య స్నానాలు ఆచరిస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రముఖ దేవాలయాల వద్ద ఘాట్ల వద్ద మరిన్ని ఏర్పాట్లు పుష్కర యాత్రి కులకు చేయాల్సి ఉంటుందన్నారు మండలాల వారీగా ఘాట్లు కల్పించాల్సిన వసతులు పట్ల అధికారులు క్షుణ్ణంగా చర్చించి 4 రోజులలో ఖచ్చితత్వంతో కూడిన నివేదికను సమర్పించాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖల నూతన ప్రతిపాద నలపై ఆయన విడివిడిగా ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై ఖోశీ నిధియా దేవి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన జ్యోతుల సతీష్



**కాకినాడ(సిటిజన్ టైమ్స్)మే 1**

మేడే సందర్భంగా న్యూరో స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతుల సతీష్ ప్రారంభించారు. ముందుగా కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. మేడే పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జై హనుమాన్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సోదరులు ఉద్దేశించి యూనియన్ అధ్యక్షులు పోతుల రాజు, ఉపాధ్యక్షులు మాటపర్తి సాయిబాబు మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాకినాడ నాగమల్లి జంక్షన్ వద్ద గల న్యూరో స్టార్ ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన వంతుగా మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతుల సతీష్ చేతుల మీదగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పేదలకు వైద్యం చేయడంలో డాక్టర్ అశోక్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

## రాజోలులో వైసీపీకి ఎదురు దెబ్బ....



**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మే 1:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. సఖినేటిపల్లి మండలంలోని అంతర్వేది దేవస్థానం గ్రామంకు చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో వీరంతా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఇన్చార్జ్ అమూల్య కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ చేరికల కార్యక్రమంలో ఫోకస్ బూత్ అబ్జర్వర్ హాజీ ముక్రం హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షులు తాడి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పప్పుల లక్ష్మీ సరస్వతి, పోతబత్తుల శ్రీనివాస్, చెల్లింగి శ్రీనివాస్, మానుపాటి సూరిబాబు, నల్లి రాజు, కడలి వెంకటరత్నం ఇల్లింగి వేణు, శంకరగుప్తం నాని, పోతురాజు కృష్ణ, కడలి రమేష్, సంగం సుధాకర్ పలువురు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు

**- కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది**





**అమరావతి:( సిటిజన్ టైమ్స్ ): మే:01**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కార్మిక, కర్షక సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అపారమని, వారి కష్టం లేకుండా ఏ రంగం ముందుకు సాగదని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూలీలు, కార్మికులు, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన స్తంభాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతి, నిర్మాణ రంగ విస్తరణ ఇవన్నీ కార్మికుల శ్రమ ఫలితమేనని ఆయన అన్నారు. వారి కష్టానికి తగిన గౌరవం, గుర్తింపు లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు. కార్మికులకు భద్రత, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెంపు, కనీస వేతనాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కొత్త పథకాలు తీసుకొస్తున్నామని చెప్పారు. కర్షకుల గురించి ప్రస్తావిస్తూ, రైతులే దేశానికి అన్నదాతలని, వారి శ్రేయస్సు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముఖ్యమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మెరుగైన ధరలు, సాగుకు అవసరమైన మద్దతు, ఆధునిక సాంకేతికత అందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కార్మికుల హక్కులను కాపాడటం అత్యంత అవసరమని, సమాజం మొత్తం వారి శ్రమను గౌరవించాల్సిన బాధ్యత ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి కార్మికుడి జీవన ప్రమాణం మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మేడే రోజు కార్మికుల త్యాగాలను, కష్టాలను గుర్తుచేసుకునే సందర్భమని, వారి సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి పథంలో కార్మికులు, కర్షకులు భాగస్వాములై ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్మికులు సురక్షితంగా, గౌరవంగా జీవించే సమాజం నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.


## నారమాకులపల్లిలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి



**మదనపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మే 1. సిటిజన్ టైమ్స్**

పీలేరు నియోజకవర్గం కె.వి.పల్లి మండలం వగళ్ల గ్రామం నారమాకులపల్లిలో పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లను ఇంటి వద్దకే అందిస్తున్నామని,పేదలకు అండగా నిలవడమే మా ప్రభుత్వ లక్ష్యమని, పెన్షన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. నారమాకులపల్లిలో 100% పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని,ఒక్క లబ్ధిదారుడు కూడా మిగలకుండా అందరికీ అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా నల్లవీర గంగాభవాని జాతర



**మదనపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 1 సిటిజన్ టైమ్స్.**

అన్నమయ్య మదనపల్లి జిల్లా వాల్మీకిపురం లో వెలసియున్న గ్రామ దేవత శ్రీ నల్లవీర గంగాభవాని ఆలయంలో 30 వతేది శుక్రవారం ఉదయం వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. అప్పటినుండి మూడో తేదీ వరకు శ్రీ గంగమ్మ జాతర వైభవంగా జరుగుటకు ఏర్పాటు జరుగుచున్నవి. అర్చన, ప్రత్యేక అలంకరణలు చేశారు. ఆలయంలో అర్చకులు శాస్త్రక్తంగా గణపతి పూజ కలిసస్థాపన, హోమాధి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రము ఉలవదేవర నిర్వహించి అమ్మవారికి ఉలవలు నైవేద్యం, హారతి ఇత్యాధి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ధర్మకర్త రామ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు వరద రమణారెడ్డి, మురళి, వేణుగోపాల్, కోసూరి రమేష్, పులి బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వక కలిసిన కాకినాడ కలెక్టర్

**కాకినాడ సిటిజన్ టైమ్స్ మే 1**

జిల్లా పర్యటన నిమిత్తం కాకినాడ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ని స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ మర్యాదపూర్వకంగా కలిసారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అభినందించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

## గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రంలో రెండవ స్థానం టాపర్గా నిలవడం గర్వకారణం





**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 1**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రతతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాల ద్వారా నిరూపించి, జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 5 విద్యార్థులను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనాలు అభినందించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థుల ప్రతిభ గర్వకారణమ న్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టడం పట్ల జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు సంయుక్తంగా హర్షం వ్యక్తం చేశారు. అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్థు లను వారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సంప్రభుత్వ పాఠశా లల్లో చదువుతూ, పరి మిత వనరులతోనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులు ర్యాంకులు సాధించడం వారి పట్టుదలకు నిలువెత్తు నిదర్శ నమన్నారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు టాపర్లుగా నిలవడం గర్విం చదగ్గ పరిణామమన్నారు. విద్యార్థుల కష్టానికి తోడు ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిదన్నారు. సూచించారు.వచ్చే విద్యా సంవత్సరంలో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా మరిన్ని ప్రణాళికలు రూపొందిం చాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.ఈ విజయం సాధించిన విద్యార్థులందరికీ, వారి తల్లిదండ్రుతల్లిదండ్రులకు, విద్యాశాఖ అధికారులకు జిల్లా యంత్రాంగం తరపున శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రతిభల్లో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని అభిలాషించారు.జిల్లా ఎస్పీ రాహుల్ మీనా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులంతా ఇదే స్ఫూర్తి తో ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలన్నారు.ఉన్నత చదువుల్లోనూ విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో 590 మార్కు లు పైబడిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 12 మంది వరకు ఉన్నారన్నారు.మొత్తం 241 ప్రభుత్వ పాఠశాలలకు 94 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత 145 పాఠశాలలు 61.99% ఉత్తీర్ణత రెండు పాఠశాలలు 60 శాతం లోపు ఉత్తీర్ణత సాధించాయని డీఈవో పి నాగేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా బాలిక లలో 596 మార్కులతో ఎస్ ఆర్ ఎల్ నిహారిక ప్రథమ స్థానం సాధించారన్నారు.ఎన్. కృతిక 595 మార్కులు జిహెచ్ సత్య దుర్గ 595 మార్కులు సిహెచ్ జ్యోతి శ్రీ 593 మార్కులు కే అభిశ్రీ 593 మార్కులు సాధించారని వీరిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జిల్లా ఎస్పీ లు మనస్ఫూర్తిగా హృదయ పూర్వకంగా అభినందించారు.పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో సూచించారు.ఈ అభినందన కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి జి. సూర్య ప్రకాశం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతిభకు గౌరవం... ప్రభుత్వ పాఠశాలలకు కొత్త వెలుగు : పల్లా



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,మే :01**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రముఖ దినపత్రికల తొలి పేజీల్లో ప్రదర్శించడం రాష్ట్ర చరిత్రలో ఒక విశిష్టమైన ముందడుగు అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇన్నేళ్లుగా కార్పొరేట్ విద్యాసంస్థలకే పరిమితమైన గుర్తింపు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దక్కడం విద్యా రంగంలో సానుకూల మార్పుకు సంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిభకు తగిన గుర్తింపు లభించడం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రధాన అంశమని అన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రజల ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని పెంచే చారిత్రాత్మక చర్యగా అభివర్ణించారు. ఈ కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి నారా లోకేష్ను పల్లా శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో గుర్తింపుకు ఉన్న ప్రాముఖ్యతను నారా లోకేష్ సరిగ్గా అర్థం చేసుకుని ఆచరణలోకి తీసుకువచ్చారని కొనియాడారు. మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. 'లీప్' వంటి కార్యక్రమాల ద్వారా మార్కులతో పాటు గుర్తింపుకూ సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందిస్తూ, విద్యార్థుల్లో ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా తీసుకుంటున్న ఈ చర్యలు రాష్ట్ర విద్యా రంగానికి బలమైన పునాది వేస్తాయని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# మద్యం త్రాగి వాహనాలు నడిపితే జైలుకే

### కాకినాడ జిల్లా పోలీసుల హెచ్చరిక



**కాకినాడ (సిటిజన్ టైమ్స్)ఏప్రిల్ 1**

కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా మద్యం త్రాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురు వ్యక్తులపై పెద్దాపురం ఎస్సై వి. మౌనిక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వారిని కోర్టు ముందు హాజరుపరచగా గౌరవ మేజిస్ట్రేట్ వారు ఒక్కొక్కరికి 10,000 రూపాయలు చొప్పున 5 మందికి 50 వేల రూపాయలు జరిమానా మరియు మరో ఇద్దరికి 5 రోజుల చొప్పున జైలు శిక్షలు విధించగా వారిని పెద్దాపురం సబ్ జైల్లో వశపరచడం జరిగింది. ఎవరైనా త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కాకినాడ జిల్లా పోలీసు అధికారులు హెచ్చరించారు.

# సిపిఐ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు....

**సఖినేటిపల్లి సిటిజన్ టైమ్స్, మే 1**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలను కార్మికుల పర్వదినమైన మే డే ను సిపిఐ ఆధ్వర్యంలో మండలంలో ఘనంగా నిర్వహించారు. అంతర్వేది, గొంది, కేశవదాసుపాలెం, సఖినేటిపల్లి, మోరి తదితర గ్రామాలలో సిపిఐ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు స్థూపాల పైన గ్రామ కూడలిలోనూ సిపిఐ జండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చెల్లిబోయిన కేశవ శెట్టి, గడ్డం ప్రభాకర్ రావు, సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు, చెల్లిబోయిన తాతారావు, దొండపాటి చిట్టి రాజు, ఆకన నాగేశ్వరరావు, దిపాటి గంగాచలం, దొండపాటి భానోజీ, గేదెల తిరుపతి, తాడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక లోకానికి చేదోడువాదోడుగా కూటమి ప్రభుత్వం...

### కూటమి ప్రభుత్వ హయంలో కార్మికులకు భద్రత, భరోసా...

### కార్మికులకు, కర్షకులకు అందుబాటులో సంక్షేమ పథకాలు...

### మే డే వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేట సిటిజన్ టైమ్స్ మే 1**

కార్మికుల రక్షణ, శ్రేయస్సు కోసం కార్మికులు నినదించిన రోజే మే డే అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మే డే సందర్భంగా రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్మిక దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే, కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి భీమవరం పాల్గొన్నారు.కార్మికుల హక్కులు, బాధ్యతలు గుర్తెరిగి కార్మిక శ్రేయస్సు కోసం ఎలుగెత్తి చాటే రోజు కార్మిక దినోత్సవమని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం కార్మికుల కోసం అమలు చేస్తున్న పథకాలను వారికి వివరించారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సే పరమావధిగా పనిచేస్తుందన్నారు. కర్షక లోకానికి, కార్మికుల లోకానికి అండగా ఉంటుందన్నారు. ఆకలి రహిత సమాజం కోసం అన్న క్యాంటీన్లు నడుపుతుందన్నారు. సామాజిక భద్రతా పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటివన్నీ కార్మికుల జీవితాల్లో అభ్యున్నతి నింపడానికి అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో సుమారుగా 88 లక్షలమంది అసంఘటిత కార్మికులు ఉన్నారన్నారు. వారంతా వివిధ వృత్తుల్లో ఉన్నారన్నారు. వారందరి సంక్షేమం కోసం రూ.615 కోట్లతో అసంఘటిత కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.2019 -24 మధ్య వైయస్ జగన్ పాలనలో కార్మికుల కోసం అంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వం పెట్టిన పథకాలన్నీ రద్దు చేశారన్నారు.ఎవరైనా కార్మికుడు అకస్మాత్తుగా చనిపోతే రూ 60వేలు అందజేసే వారని, రూ.20 వేలు దహన ఖర్చుల కింద ఇచ్చేవారన్నారు. కార్మికుల పిల్లలు చదువుకుంటుంటే రూ.20 వేలు అందజేసేవారన్నారు. కార్మికుల పిల్లల వివాహాలకు రూ. 20వేలు అందజేసే వారన్నారు.



మహిళా కార్మికులకు డెలివరీ అయితే రూ.20 వేలు అందజేసే వారన్నారు. వీటన్నిటినీ వైయస్ జగన్మోహన్ రెడ్డి రద్దు చేశాడని వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క సంక్షేమ పథకం కూడా అందకుండా చేశాడన్నారు.భవన నిర్మాణ కార్మికులు అయితే నరకం చూశారన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తున్నామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, త్వరలోనే రావులపాలెంలో సైతం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, పరిశ్రమల స్థాపన ఇవన్నీ కార్మికులకు ఉపాధి కల్పించడానికి తోడ్పాటు అందిస్తున్నాయన్నారు. త్వరలో లాజిస్టిక్స్ కంపెనీలు సైతం రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. కార్మికుల్లో నైపుణ్యం పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. 25 వేల మంది వరకు కార్మికులు ఆయా అంశాల్లో నైపుణ్య శిక్షణ పొందుతున్నారన్నారు. కార్మిక దినోత్సవం లో కార్మికులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్మికుల కు ప్రభుత్వం కల్పించే ప్రతి పథకం పైన కార్మికులంతా అవగాహన పెంచుకొని నమోదు చేసుకోవాలన్నారు.

# కాకినాడ నుండి మైసూరుకు వెళ్లే రైలు ప్రారంభం

### త్వరలో ఢిల్లీ, వారణాశి, జోద్పూర్, త్రివేంద్రంలకు

### కాకినాడ నుండి రైళ్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,(సిటిజన్ టైమ్స్)మే 1**

కాకినాడ నుంచి వారానికి మైసూరుకు వెళ్లే రైలును కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో నిర్వహించిన రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్లతో పాటు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ హాజరయ్యారు. ఈ రైలు కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ నుండి సోమ, శుక్రవారాల్లో ఉదయం 9 గంటలకు బయలుదేరి వెళ్తుంది. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ విలేకరులతో మాట్లాడారు. ఈ రైలు ప్రయాణం వల్ల ఎంతోమందికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ ప్రయాణం రైతులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. 75 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ భారత్ పథకంలో భాగంగా కాకినాడ, సామర్లకోట, తుని, పిఠాపురం రైల్వే స్టేషన్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులో తీసుకొస్తామన్నారు. కోస్తా రైల్వే క్యారిడార్ నిమిత్తం తాను పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చానని అలాగే తుని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా తన వంతు కృషి చేస్తానన్నారు. కాకినాడ నుంచి ప్రయాణికుల సౌకర్యార్థం ఢిల్లీ, వారణాసి, జోధ్పూర్, త్రివేంద్రంలకు రైలు సర్వీసులు నడిపేందుకు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎంపీ చెప్పారు. కాకినాడ నుండి మైసూరు వెళ్లే ఈ రైలు సుమారు 32 స్టేషన్లో ఆగుతుందని ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఉదయ్ శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సూపర్వైజర్ కే శ్రీనివాస్ రావు, సిసిఎస్ ఇవి సుబ్బారావు, సిఆర్ఎస్ మోహన్ కుమార్, సీటిఐ డి సుబ్రహ్మణ్యం, టెలికం జెఇ కె ప్రద్యుమ్న, టిటిఐ టీఆర్ సాగర్, ఎలక్ట్రికల్ సత్యనారాయణతో పాటుగా జనసేనకు చెందిన పలువురు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# జగ్గయ్య చెరువులో ఘనంగా మే డే కార్మికుల దినోత్సవం

**కాకినాడ జిల్లా పిఠాపురం**
**మే 1 సిటిజన్ టైమ్స్**

పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు నందు గాది కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మేడే ను కార్మిక దినోత్సవం పురస్కరించుకుని మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రెసిడెంట్ పప్పుల వీరబాబు, కార్యదర్శి ఉమ్మ గోవిందు విచ్చేశారు.ఈ సందర్భంగా గాది కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రమజీవుల ప్రతి చెమటబొట్టు సలాం కొడుతూ



ప్రతి ఒక్క కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. మనకు శ్రమకు ఫలితం దక్కాలంటే మనందరం ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సభ్యులు గడ్డాల కిషోర్ ,వేమగిరి రాజు,మల్లాడి దుర్గ,గడ్డాల దుర్గ, పోలిశెట్టి చంద్రశేఖర్, గాది కోటేశ్వరరావు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ డాక్టర్ పణికిరణ్ను అభినందిస్తున్న

### అర్ఎంసి ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్.



**కాకినాడ (సిటిజన్ టైమ్స్)ఏప్రిల్ 1**

ప్రొఫెసర్ గా పణికిరణ్ కు పదోన్నతి రంగరాయలో బాధ్యతలు స్వీకరణ అభినందించిన ఆర్ఎంసి ప్రిన్సిపాల్, జిజిహెచ్ సూపరింటెండెంట్, ప్రొఫెసర్లు కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పోరెన్సిక్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పణికిరణ్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి సౌరబ్ గౌర్ నుంచి ఈ నెల 29న ఉత్తర్వులు అందాయి. ఈ నేపద్యం శుక్రవారం రంగరాయ పోరెన్సిక్ విభాగంలో ప్రొఫెసర్ గా డాక్టర్ పణికిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రొఫెసర్ గా పదోన్నతి పొందడంపై డాక్టర్ పణికిరణ్ ను అర్ఎం సి ప్రిన్సిపాల్ ఏ విశివర్ధన్, జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్యకుమారి, పలువురు ప్రొఫెసర్లు, రంగారాయ వైద్య సిబ్బంది అభినందించారు.

# సమ్మర్ వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి...



**అమలాపురం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ మే 1**

హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ వారి ఆధ్వర్యంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సమ్మర్ వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ శిక్షణా శిబిరాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హరీష్ మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా శారీరక దృఢత్వం సాధించాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

## కాపు కళ్యాణ మండపం ప్రారంభం ప్రారంభించిన ముమ్మిడివరం ఎమ్మెల్యే

### స్థల దాత గోదాసి నాగేశ్వరరావు ను అభినందించిన ఎమ్మెల్యే



**ముమ్మిడివరం సిటిజన్ టైమ్స్ మే 1**

పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా పలువురు దాతలు కళ్యాణ మండపాలు నిర్మించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి లోని గోదశివారిపాలెం గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీ సీతారామ కాపు మండపాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కళ్యాణ మండపానికి స్థలం సమకూర్చిన దాత గోదాసి నాగేశ్వరరావును అభినందించారు. ప్రముఖ కాపు నాయకుడు గోదాశి నాగేశ్వరరావు పూర్వీకులకు ఆ గ్రామంలో స్థలం ఉండగా ఆ ఇంటిని కాపు కళ్యాణమండపం మార్చాలని నిర్ణయించి ప్రభుత్వం 10 లక్షలు నిధులు మంజూరు చేయగా మిగిలిన 16 లక్షల దాతల సహకారంతో కళ్యాణ మండపం పూర్తి చేశారు. నాగేశ్వరరావు చిరకాల కోరిక కాపు కళ్యాణ మండపం నిర్మించడం కోసం తన స్థలాన్ని కేటాయించడం పట్ల పలువురు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ని దర్శించిన హై కోర్ట్ జడ్జి



**రామచంద్రాపురం సిటిజన్ టైమ్స్ మే 1**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి సత్తి సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారిని, మాణిక్యాంబ అమ్మవారిని దర్శనం చేసుకుని ఉన్నారు.వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేసిన ఎంపీ హరీష్ బాలయోగి...



**ఐ పోలవరం సిటిజన్ టైమ్స్ ఏప్రిల్ మే 01**

వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు భరోసా కల్పించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం గ్రామంలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ పేదల సేవలో కార్యక్రమం ద్వారా ప్రతి నెల మొదటి తారీఖున ఉదయాన్నే లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే పంపిణీ చేస్తున ఎన్డీఏ ప్రభుత్వం అందరి సేవలో ఉంటుందన్నారు. డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొత్తం 1,94,669 పెన్షన్లకుమొత్తం రూ. 83.97 కోట్లు రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీ హరీష్ వివరించారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది...

### పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేట సిటిజన్ టైమ్స్ మే 1**

పేద ప్రజల కళ్ళల్లో ఆనందం, వారి అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం కొత్తపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా తానే పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే 41,718మందికి సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మొత్తం పించన్లకు గాను రూ.18.23 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతీ నెల ఠంచనుగా పింఛన్ అందిస్తూ పేదల జీవితాలకు భద్రత కల్పిస్తున్నామని వ్యాఖ్యానించారు.



## విలువిద్య సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 1**

యువతకు క్రీడాకారులకు క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, క్రమశిక్షణ, ఏకాగ్రతకు నిలవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలగా ఉన్న కామనగరుగు చల్లపల్లి రోడ్ లో ఉన్న 'ది అమలాపురం కాలేజీ 'నందు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సాయి విలువిద్య సంస్థ వారి ద్వారా విలు విద్య సమ్మర్ కోచింగ్ క్యాంపు 2026 ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విలువిద్యలో నవశకాన్ని తీసుకొచ్చే దిశగా శాప్ క్రీడల వేదికగా సరికొత్త అడుగు పడిందన్నారు?. క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం శాప్ ద్వారా క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీ సేందుకు 'నవశకం' పేరుతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిం దన్నారు.?ముఖ్యంగా మన సంస్కృతిలో భాగమైన విలువిద్య (ఆచరి) క్రీడలో మన జిల్లా యువతకు అపారమైన ప్రతిభ ఉందని, ఈ ప్రతి భను అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే ఈ క్రీడల పోటీల ప్రధాన లక్ష్యమన్నారు.తద్వా రా గ్రామీణ ప్రతిభకు గుర్తింపు లభిస్తుందన్నారు. మారు మూల ప్రాంతాల్లో ఉన్న సహజ సిద్ధ మైన విలువిద్య క్రీడాకారులను గుర్తించి, వారికి సరైన వేదికను కల్పించడం జరిగిందన్నారు.

?శాప్ ఆధ్వర్యంలో అత్యాధునిక విల్లులు మరియు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించడం ద్వారా క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించడం జరుగుతోశీదన్నారు.?మౌలిక సదుపా యాల



కల్పన ద్వారా, జిల్లాలో ప్రత్యేక విలు విద్య శిక్షణ కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు.?ఏకాగ్రత సాధన ఈ క్రీడకు అత్యంత అవసరమన్నారు విలువిద్య అనేది కేవలం గురి పెట్టడం మాత్రమే కాదని,మనస్సును అదుపులో ఉంచుకునే కళ అన్నారు. విద్యార్థుల్లో ఏకా గ్రతను పెంచి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్పోర్ట్స్ సిబ్బంది పాటుపడా లన్నారు. గురి చూసి బాణాన్ని వదిలి నట్లుగా యువత జీవిత ఆశయాల పట్ల స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగాలన్నారు.?విలువిద్య లో నైపుణ్యం సాధించి, కోనసీమ జిల్లా కీర్తిని రాష్ట్ర, జాతీయ స్థాయి లో ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. క్రీడా కారులకు అవసరమైన అన్ని వసతులను కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. యువత స్ఫూర్తితో ముందుకు సాగుతూ విజయపథంలో పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్డివో రుద్ర, విలువిద్య అధ్యక్షులు గోపాలకృష్ణ, కోచ్ డి.సాయి బాబా, స్థానిక తాసిల్దార్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మానవుడు ఆచరించే ప్రతి మంచి పని ఆధ్యాత్మికతే పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా



**కాకినాడ జిల్లా పిఠాపురం మే 1 సిటిజన్ టైమ్స్**

మానవుడు ఆచరించే ప్రతి మంచి పని ఆధ్యాత్మికతే అని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామివారు అనుగ్రహ భాషణ చేసారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, పిఠాపురం వైశాఖ పౌర్ణమి మహాసభను పీఠాధిపతి డా॥ఉమర్ ఆలీషా స్వామివారు జ్యోతి ప్రజ్వలన చేసి, సభను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్.వి. శివరాం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కనకారావు, నాబార్డ్ డి.డి.ఎమ్. డా. సోము నాయుడు, బి.సి.ఎన్.ఎల్. ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు, కోనసీమ సీవీడ్జ్ కంపెనీ అధినేత డా. రామరాజు, ప్రముఖ మహిళా పారిశ్రామిక వేత్త యాళ్ళ పద్మలత ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసశీగించారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా ధాన్యపు కుచ్చుల పంపిణీ, మలిరెడ్డి వీర శివ సహాయంతో కాకినాడ ప్రజా విద్యాలయం వారికి 300 కాపీ రైటింగ్ బుక్స్, 60 స్టూల్స్, పరిపాలన భవనానికి 16 సీలింగ్ ఫాన్స్ బహూకరించడం జరిగింది. దశాబ్దాల తరబడి సేవలు అందిస్తున్న పొలిమేరు గంగమ్మ, ఉప్పులూరి నూకరత్నం, మహమ్మద్ గౌస్ మొహిద్దీన్ లను స్వామి శాలువాలు కప్పి, జ్ఞాపికలు బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైశాఖ పౌర్ణమి పుణ్య కాలంలో 45 మందికి పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా స్వామి వారు మహామంత్రం ఉపదేశించారు. మునిసిపల్ కమిషనర్ కనకారావు స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ని స్వామివారి అమృత హస్తములతో ఆవిష్కరింప చేసి, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతీ ఒక్కరూ యాప్ సేవలు సద్వినియోగం చేసుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఎన్.వి. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పాటుపడుతున్న పీఠం సేవలను కొనియాడారు. వ్యక్తి బాగుండాలి, సమాజం బాగుండాలి అని స్వామి వారిలో ఉన్న దివ్యమైన శక్తిని ప్రసరింప చేసి, మానవులలో ఉన్న స్వార్థం, అసూయ నిర్మూలించుటయే ఆధ్యాత్మికత అని అన్నారు. నాబార్డ్ డి.డి.ఎమ్. డా॥ సోము నాయుడు మాట్లాడుతూ పీఠంలో ఉన్న వేలాది మంది మహిళల ఆర్థిక సాధికారత కోసం నాబార్డ్ ద్వారా సబ్సిడీతో బ్యాంకు రుణాలు అందచేస్తామని, మహిళల ఉపాధి కోసం అనేక కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మహిళా పారిశ్రామిక వేత్త శ్రీమతి యాళ్ళ పద్మలత మాట్లాడుతూ మహిళల సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా స్వామివారి సేవలు అభినందనీయం అని అన్నారు. కోనసీమ సీ.వీడ్జ్ కంపెనీ అధినేత డా॥ రామరాజు మాట్లాడుతూ మహిళా మూర్తులు బయో గ్యాస్ ను వంట గ్యాస్ గా వినియో గించుకునే విధానం సభకు తెలియ చేసారు. తాత్విక బాల వికాస్ చిన్నారుల ప్రసంగాలు సభికులను అలరింప చేసినవి. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, సెంట్రల్ కమిటీ సభ్యులు ఎ.వి.వి. సత్యనారాయణ, కె. స్వర్ణలత, పేరూరి కోమలి, డా॥ పింగళి ఆనంద్ కుమార్, కె. సూర్యలత తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభలో అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వర రావు వైశాఖ పౌర్ణమి సభ విశిష్టతను సభకు వివరించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి డా॥ ఉమర్ ఆలీషా స్వామి వారు అనుగ్రహ భాషణం చేస్తూ జ్ఞానము, యోగము ద్వారా మానసిక స్థిరత్వం, ఏకత్వం సిద్ధించి, మానవత్వపు విలువలు పరిరక్షించుకోమని పిలుపునిచ్చారు. పీఠంలో స్త్రీమూర్తులు కాలాన్ని సద్వినియోగం చేసుకుని మహిళా ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. సమాజంలో తల్లి, తండ్రి, విద్య నేర్పిన గురువు, ఆధ్యాత్మిక గురువును తుది శ్వాస విడిచే వరకు మర్చిపోకుండా గౌరవించాలని అన్నారు. ఆధ్యాత్మికత ద్వారా మానసిక కల్మషం తొలగించుకుని, మానసిక వికాసం పొందాలి అన్నారు.

# అమలాపురంలో ప్రజాదర్బార్

### అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారానికి ఆదేశించిన ఎమ్మెల్యే ఆనందరావు

### లోకేష్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం...

### లోకేష్ బాబు టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు పార్టీకి కొత్త ఉత్తేజం

**అమలాపురం సిటిజన్ టైమ్స్ మే 01**

అమలాపురం పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి మొత్తం 24 అర్జీలు అందగా, వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన క్యాడర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ, ప్రతి వ్యక్తికీ చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించినట్లుగా, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఈ కూటమి ప్రభుత్వం మరో పది పదిహేను ఏళ్ల పాటు అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, వారి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేష్ పర్యవేక్షణలో పార్టీ కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం నెలకొంటుందని ఎమ్మెల్యే ఆనందరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక



కార్యదర్శులు మెట్ల రమణబాబు, చెరుకూరి సాయిరాం, పెచ్చెట్టి విజయలక్ష్మి,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాలరామం, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చుటి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారి జయ వెంకటలక్ష్మి, అమలాపురం రూరల్ మండల టిడిపి అధ్యక్షులు చల్లంగి సాయిబాబు, ఆత్మ చైర్మన్ చిక్కం సుధా రాణి, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, కర్రీ రామస్వామి, పొలమూరి ధర్మపాల్, అధికారి బాబ్జి, అబ్బాయి వెంకన్న, గుత్తుల నాగేశ్వరరావు, గెల్లి మీనా కుమారి, వలవల శివరావు, ఏరుబండి వెంకటేశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, మాడ మాధవి, పలివెల శ్రీనివాసరావు, నల్లా చిట్టి, మరియు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ నేరాల నియంత్రణకు కఠిన చర్యలు

### జాయింట్ కలెక్టర్ కె. అపూర్వ భరత్



**కాకినాడ సిటిజన్ టైమ్స్ మే 1**

జిల్లాలో ఎక్సైజ్ నేరాల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.అపూర్వ భరత్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని మద్యం షాపులు, బార్లు, క్లబ్బులు, డిపోలతో పాటు మొలాసిస్, మిథనాల్ యూనిట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. ముఖ్యంగా రెక్టిఫైడ్ స్పిరిట్, డీనేచర్డ్ స్పిరిట్ లైసెన్సుల వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని, ఎక్సైజ్ ఆదాయం పెంపుతో పాటు నేరాల అదుపునకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారిణి శ్రీమతి ఎం. కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి రామకృష్ణ, వివిధ ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### – ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి తిరుపతిరావు డిమాండ్

### ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే



**కొత్తపేట సిటిజన్ టైమ్స్ మే 1**

కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మికులకు వ్యతిరేకంగా బడా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు లేబర్ కోడ్ లను తక్షణం రద్దుచేసి రాజ్యాంగంలో ఉన్న కార్మిక చట్టాలు అమలు చేయాలని కార్మికుల సంక్షేమానికి చర్యలు చేపట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి రేవు తిరుపతిరావు డిమాండ్ చేశారు. శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక దినోత్సవం 140 వ మేడే సందర్భంగా కొత్తపేట పంచాయితీ సెంటర్లో భారత కార్మిక సంఘాల సమాఖ్య అనుబంధంగా ఉన్న జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు సుత్తి కొడవలి గుర్తు కలిగిన ఐఎఫ్టియు జెండాను ఎగురవేసి కార్మికులందరికీ స్వీట్లు పంచారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతిరావు మాట్లాడుతూ 1886 మే 1న చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం కార్మిక హక్కుల కొరకు జరిగిన పోరాటంలో అమరులైన ఎంతోమంది కార్మికుల రక్తంతో ఎర్రజెండా ఏర్పడిందని అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మే ఒకటిన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే గా జరుపుకుంటారని తెలిపారు మనదేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో కార్మికుల సంక్షేమం కొరకు అనేక హక్కులను రూపొందించి చట్ట రూపం చేశారని అలాంటి కార్మిక హక్కులు నేటి పాలక ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని కార్మికుల శ్రమను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు దోచుకునే విధంగా కొత్త చట్టాలు తీసుకురావడం అన్యాయమని అన్నారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు ఎలాంటి వసతులు కల్పించకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు రాజ్యాంగపరమైన హక్కులు అమలు చేసి వారి సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తపేట వాడపల్లి పలివెల పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రకుల్ ప్రీత్ సింగ్ రెడ్ ఎలిగాన్స్‌లో తడిసి ముద్దయింది

# అతడితో రిలేషన్ షిప్ అందుకే సీక్రెట్ గా!



బాలీవుడ్ నటి కృతికా కమ్రా కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితాన్ని బ్యాలెన్స్ చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు కనిపిస్తోంది. క్రికెట్ ప్రజెంటర్, నటుడు గౌరవ్ కపూర్‌తో ఉన్న రిలేషన్ షిప్ గురించి చాలా కాలంగా పుకార్లు వినిపిస్తున్నాయి. కానీ వాటి గురించి అమ్మడు ఏ రోజు ఓపెన్ అవ్వలేదు. ఈనేపథ్యంలో తాజాగా ఓ ఇంట ర్వ్యూలో ఆ గుట్టు విప్పేసింది. గత అనుభవాల నుండి తాను నేర్చుకున్న పాఠాలే ఇందుకు కారణమని అమ్మడు అసలు విషయం చెప్పేసింది. గతంలో వ్యక్తిగత విషయాలు , ప్రేమ వ్యవహారాలు పబ్లిక్ డొమైన్‌లో ఉండటం వల్ల ఎదురైన పరిణామాలను కృతికా గుర్తు చేసుకుంది.కెరీర్ ప్రారంభంలో రిలేషన్‌షిప్స్ గురించి అందరికీ తెలియడం వల్ల తన పని కంటే వ్యక్తిగత జీవితంపైనే ఎక్కువ చర్చ జరిగిందని ఆవేదన వ్యక్తం చేసింది. అందుకే ఈసారి బంధాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచుకోవాలని అనవ సరమైన మీడియా దృష్టి , పుకార్లకు తావు ఇవ్వకూడదని వ్యవహారమంతా గోప్యంగా ఉంచినట్లు వెల్లడించింది. నటిగా తన ప్రతిభను , సినిమాలను మాత్రమే ప్రేక్షకులు చర్చించుకోవాలని కృతిక కోరుకుంటుంది. తన జీవితంలోని ముఖ్యమైన వ్యక్తులను, వారి ప్రైవేట్ స్పేస్‌ను గౌరవించడం బాధ్యతగా చెప్పుకొచ్చింది.సెలబ్రిటీ హోదా ఉన్నా? ఇంటి గుమ్మం దాటిన తర్వాత ఉండే ప్రశాంతతను కాపాడుకోవడమే తన ప్రాధాన్యత అని స్పష్టం చేసింది. సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై వచ్చే కామెంట్లు, విశ్లేషణలు ఒక్కోసారి మానసిక ఒత్తిడికి దారితీస్తాయని కృతికా అభిప్రా యపడింది. ప్రతి విషయాన్ని ప్రపంచంతో పంచుకోవాల్సిన అవసరం లేదని కొన్ని విషయాలను మనకు మాత్రమే పరిమితం చేసుకోవడంలోనే నిజమైన ఆనందం ఉంటుందన్నది బలంగా నమ్ముతానంది. గౌరవ్ - కృతిక తరచుగా కలిసి కనిపిస్తున్నా? వారి మౌనం వెనుక ఉన్న పరిణతిని అభిమానులు కూడా అర్థం చేసుకుంటున్నారు.కృతికా కమ్రా వ్యక్తిగత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. గతంలో ఎదురైన చేదు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ప్రైవేట్ లైఫ్‌లో ఇతరుల జోక్యం లేకుండా ప్రశాంతంగా ప్లాన్ చేసుకుంది. నటిగా ఎదిగే క్రమంలో ఇలాంటి స్పష్టత ఉండటం వృత్తిపరమైన ఎదుగుదలకు కూడా ఎంతో సహాయపడుతుందని అమ్మడు విశ్వసిస్తుంది. ఇక కృతిక కెరీర్ విషయానికి వస్తే సినిమాల పరంగా ఇంకా పరిమితంగానే పని చేస్తోంది. ఇప్పటికీ సిరీస్ లు..టెలివిజన్ సీరియల్స్ తోనే బిజీగా ఉంది.



రైజింగ్ స్టార్ కేతికా శర్మ యూత్‌ఫుల్ ఆకర్షణ మరియు స్టైల్‌తో మెరిసింది

## సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ లోకి అండర్-19 వరల్డ్ కప్ హీరో

- గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌కు దూరమైన శివమ్ మావి
- మావి స్థానంలో యువ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్‌ను తీసుకున్న ఎస్ఆర్‌హెచ్
- అండర్-19 ప్రపంచకప్‌లో సత్తా చాటిన అంబరీష్
- ఈ సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఇది నాలుగో రీప్లేస్‌మెంట్
- ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న హైదరాబాద్ జట్టు



ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో దూసుకెళుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్టులో మరో మార్పు చోటుచేసుకుంది. గాయం కారణంగా పేసర్ శివమ్ మావి ఈ సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్‌ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. గజ్జల్లో గాయంతో మావి టోర్నీ నుంచి వైదొలగగా, రూ.30 లక్షలకు అంబరీష్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

చెన్నైకి చెందిన అంబరీష్, ఈ ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. కుడిచేతి వాటం మీడియం పేసర్, ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన అంబరీష్, ఆ టోర్నీలో 11 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బ్యాట్?తో, బంతితో రాణించగల సత్తా ఉండటంతో అతడిని భవిష్యత్ స్టార్‌గా పరిగణిస్తున్నారు.ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టును గాయాల సమస్య వెంటాడుతోంది. ఇప్పటికే పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు పలువురు ఆటగాళ్లను రీప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్‌ను, ఆ తర్వాత అతను గాయపడటంతో గెరాల్డ్ కోయెట్జీని తీసుకుంది. మరోవైపు, బ్రైడన్ కార్స్ గాయంతో దూరమవడంతో శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంకను జట్టులోకి చేర్చుకుంది.ప్రస్తుతం సన్‌రైజర్స్ వరుసగా ఐదు మ్యాచ్‌లలో గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆదివారం నాడు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.

## ఐసీసీ ర్యాంకింగ్స్: ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి మూడో స్థానానికి భారత్

- టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల చేసిన ఐసీసీ
- టెస్టుల్లో టీమిండియా ముందంజ
- ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసిన టీమిండియా
- వార్షిక అప్‌డేట్ కారణంగా మారిన సమీకరణాలు
- తొలి రెండు స్థానాల్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా యథాతథం
- డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మాత్రం భారత్ కు ఆరో స్థానం



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన పురుషుల టెస్ట్ టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సత్తా చాటింది. వార్షిక అప్‌డేట్ అనంతరం ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో ర్యాంకుకు ఎగబాకింది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసింది. ఐసీసీ ప్రతి ఏటా చేసే ర్యాంకింగ్స్ సమీక్షలో భాగంగా మే 2025 తర్వాత ఆడిన మ్యాచ్‌లకు పూర్తి పాయింట్లు, అంతకుముందు ఆడిన వాటికి 50 శాతం వెయిటేజీ ఇచ్చి ర్యాంకులను ఖరారు చేసింది. ఈ మార్పుల వల్ల ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 131 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసుకోగా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా 119 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. భారత్ 104 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, ఇంగ్లండ్ 102 పాయింట్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. గతంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికాలపై సాధించిన విజయాలు, పాకిస్థాన్‌పై సిరీస్ స్వీప్ ఫలితాల ప్రాధాన్యం తగ్గడంతో ఇంగ్లండ్ ర్యాంకు పడిపోయింది. అయితే, వార్షిక ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 సీజన్ పట్టికలో భారత్ ఆరో స్థానంలో కొనసాగుతుండటం గమనార్హం. స్వదేశంలో సౌతాఫ్రికాతో, ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోల్పోవడంతో భారత్ ప్రస్తుతం 48.15 పర్సంటైల్ ఆఫ్ పాయింట్స్ (పీసీటీ)తో వెనుకబడింది. ఈ డబ్ల్యూటీసీ పట్టికలో ఆస్ట్రేలియా (87.50 పీసీటీ), న్యూజిలాండ్ (77.78 పీసీటీ) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. ఇక ఇతర జట్లలో, పాకిస్థాన్ శ్రీలంకను అధిగమించగా, తగినన్ని టెస్టులు ఆడనందున ఐర్లాండ్ ర్యాంకింగ్స్ నుంచి వైదొలిగింది.

## రాజస్థాన్‌తో కీలక పోరుకు ముందు ఢిల్లీకి గుడ్ న్యూస్.. స్టార్ పేసర్ స్టార్క్ ఆగయా..!





ఐపీఎల్ 19లో భాగంగా శుక్రవారం (మే 1) ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ కీలక పోరుకు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు భారీ శుభవార్త అందింది. గాయం కారణంగా టోర్నీ ప్రారంభ మ్యాచులకు దూరమైన స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ రాజస్థాన్?తో జరగనున్న మ్యాచులో బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ యాజమాన్యం ధృవీకరించింది. భుజం గాయం నుండి కోలుకున్న స్టార్క్ గత వారం జట్టులో చేరాడని.. పూర్తి ఫిట్?నెస్ సాధించడంతో ఆర్ఆర్?తో జరగనున్న కీలక పోరులో బరిలోకి దిగుతాడని డీసీ మేనేజ్మెంట్ తెలిపింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్‌ను రూ.11.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అయితే, టోర్నీ ప్రారంభానికి ముందే స్టార్క్ గాయపడ్డాడు. భుజానికి గాయం కావడంతో ఆటకు దూరమయ్యాడు. దీంతో ఐపీఎల్ 2026 ప్రారంభ మ్యాచులకు దూరమయ్యాడు. గాయం నయం కావడంతో గత వారమే ఢిల్లీ జట్టులో చేరాడు. పూర్తి ఫిట్నెస్ సాధించడంతో శుక్రవారం (మే 1) రాజస్థాన్ రాయల్స్ తో జరగనున్న కీలక పోరులో స్టార్క్ మైదానంలో అడుగుపెట్టనున్నాడు. ఈ సీజన్?లో ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడిన డీసీ మూడు విజయాలు, ఐదు ఓటములతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఢిల్లీ ఆడబోయే ఆరు మ్యాచులు తప్పక నెగ్గాల్సిన పరిస్థితి. ఇలాంటి క్లిష్ట సమయంలో స్టార్ పేసర్ స్టార్క్ జట్టులోకి ఎంట్రీ ఇవ్వడం ఢిల్లీకి భారీ ఊరటనే చెప్పొచ్చు. భీకర ఫామ్‌లో ఉన్న రాజస్థాన్ యంగ్ ఓపెనర్స్ వైభవ్ సూర్యవంశీ, యశస్వీ జైశ్వాల్‌ను స్టార్క్ ఏ మేరకు కట్టడి చేస్తాడనేది చూడాలి.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776